రైతు ఉత్పత్తిదారుల సంస్థతో ఎంతో మేలు

సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

చేర్యాల, సెప్టెంబర్ 29 : రైతు సేవ, రైతు ఉత్పత్తిదారుల సంస్థతో రైతన్నలకు ఎంతో మేలు జరుగుతుందని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మండలంలోని నాగపురి గ్రామంలో ఆదివారం రైతు సేవ రైతు ఉత్పత్తిదారులు సంస్థ లిమిటెడ్ మూడో మహాసభ జక్కుల తిరుపతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ సహకారం ఎస్ఎఫ్ఏసీ, ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాగపురి రైతు సేవ, రైతు ఉత్పత్తిదారుల సంస్థ సేవలు బాగున్నాయని అన్నారు. కార్యక్రమంలో ఏకలవ్య ట్రస్టీ రిటైర్డ్ జిల్లా వ్యవసాయ అధికారి అమరేశ్, ట్రస్టీ కాశీనాథ్, మండల వ్యవసాయ అధికారి బోగేశ్, మాజీ సర్పంచ్ సంతోషికరుణాకర్, కృష్ణవేణి, నల్లపోచమ్మ ఆలయ చైర్మన్ గూడెపు మహేశ్, ఎఫ్‌పీవో కార్యదర్శి గుండ్రెడ్డి గురువారెడ్డి, కోశాధికారి బండకింది బాపురాజు, డైరెక్టర్లు చెప్యాల గణేశ్, కత్తుల శ్రీనివాస్‌రెడ్డి, రవికుమార్, కనకమ్మ, నవనీత, అనిత, మహేందర్, నర్సింహులు, రాములు పాల్గొన్నారు.

ఆలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

మాట్లాడుతున్న జేఏసీ అధ్యక్షుడు రమేశ్‌బాబు

చేర్యాల, సెప్టెంబర్ 28 : రాష్ట్రంలోని యాదగిరిగుట్ట, వేములవాడ, కొండగట్టు, కొమురవెల్లి, భద్రాచలం, బాసర ఆలయాల ఉద్యోగులు, అర్చకుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మేజర్ టెంపుల్స్ జేఏసీ అధ్యక్షుడు గజ్వేల్ రమేశ్‌బాబు కోరారు. కొమురవెల్లి మల్లన్న క్షేత్రంలోని అతిథిగృహంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలోని ఆలయాల్లో అమల్లో ఉన్న జీవో నంబర్లు 261, 888 సవరణ చేయాలని కోరారు. సమావేశంలో యాదగిరిగుట్ట ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి మంద స్వామి, వేములవాడ దేవస్థానం ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు శ్రీరాములు, మల్లన్న ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, కొమురవెల్లి ఆలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పడిగన్నగారి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఎస్.విజయకుమార్, ఏఈవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నీలకంఠ సమాజానికి స్థలం కేటాయించాలి

సిద్దిపేట, సెప్టెంబర్ 29: హైదరాబాద్‌లో నీలకంఠ సమాజానికి మూడెకరాల స్థలం కేటాయించాలని నీలకంఠ సమాజం సభ్యులు కడవేర్గు నర్సింహులు, సురేశ్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం సిద్దిపేటలోని నీలకంఠ సమాజ భవనంలో సమాజ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నీలకంఠ సమాజం పాలకవర్గం గడువు ముగిసిందని, వెంటనే ఎన్నికలు నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకుంటామన్నారు.

సమావేశంలో పాల్గొన్న నీలకంఠ సమాజంసభ్యులు

కార్యక్రమంలో సభ్యులు లక్ష్మీరాజ్యం, యోగీశ్వర్, జార్జన్, సతీశ్, రాజులు పాల్గొన్నారు.

విలీనమా...గ్రామ పంచాయతీలా..

మల్లన్నసాగర్ ముంపు గ్రామాల ఆర్‌అండ్‌ఆర్ కాలనీ

- ముంపు గ్రామాల్లో వెలువడని ఓటర్ల ముసాయిదా
- అయోమయంలో ముంపు గ్రామాల ప్రజలు

గజ్వేల్, సెప్టెంబర్ 29: సిద్దిపేట జిల్లా మల్లన్నసాగర్ ప్రాజెక్టులో భాగంగా ముంపునకు గురైన తొగుట మండలంలోని గ్రామాల ప్రజలకు గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని మూత్రాజ్‌పల్లి, సంగాపూర్ గ్రామాల మధ్యన 600 ఎకరాల విస్తీర్ణంలో సుమారు 25 వందల ఇండ్లతో ఆర్‌అండ్‌ఆర్ కాలనీని నిర్మించారు. నాలుగేండ్లుగా ఆర్‌అండ్‌ఆర్ కాలనీలోనే తొగుట మండలంలోని ఏటిగడ్డకిష్టాపూర్, పల్లెపహాడ్, బ్రహ్మణ బంజేరుపల్లి, లక్ష్మాపూర్, వేములఘట్, తాండ, కొండపాక మండలం సింగారం, ఎర్రవల్లి గ్రామాలకు చెందిన ప్రజలు నివసిస్తున్నారు. గజ్వేల్ మున్సిపల్ పరిధిలోనే ఆర్‌అండ్‌ఆర్ కాలనీ నిర్మాణం చేపట్టడంతో ముంపునకు గురైన గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేస్తారా లేక గ్రామ పంచాయతీలుగానే కొనసాగిస్తారా అనేది ఆయా గ్రామాలో ప్రధాన చర్చ కొనసాగుతున్నది. ప్రభుత్వం ఇటీవల పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల ముసాయిదా ప్రకటించింది. కానీ మల్లన్నసాగర్‌లో ముంపునకు గురైన తొగుట మండలం ఏటిగడ్డకిష్టాపూర్, పల్లెపహాడ్, బంజేరుపల్లి, లక్ష్మాపూర్, వేములఘట్, తాండ, కొండపాక మండలం సింగారం, ఎర్రవల్లి గ్రామాలకు సంబంధించిన ఓటర్ల ముసాయిదాను ప్రకటించకపోవడంతో ఆయా గ్రామాలను గజ్వేల్ మున్సిపాలిటీలో విలీనం చేసేందుకే ఆపారనే బలం చేకూరుతుంది. అయితే ముంపు గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేస్తారా లేక గ్రామ పంచాయతీలుగానే కొనసాగిస్తారా అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ముంపు గ్రామాల్లోని పంచాయతీల్లో 13 వేల మంది ఓటర్లు ఉన్నారు. గ్రామ పంచాయతీల పాలన ముగిసే వరకు కూడా పంచాయతీలుగానే కొనసాగాయి.

గజ్వేల్ రెవెన్యూ పరిధిలో ఆర్‌అండ్‌ఆర్ కాలనీ...

గజ్వేల్ రెవెన్యూ పరిధిలోనే ఆర్‌అండ్‌ఆర్ కాలనీ ఉండడంతో తప్పకుండా మున్సిపాలిటీలో విలీనం చేస్తారనే అనుమానాలను ఆయా గ్రామాల ప్రజలు వ్యక్తం చేస్తుండగా అధికారులు మాత్రం ఇప్పటి వరకు తమకు ఎలాంటి సమాచారం లేదని చెబుతున్నారు. గజ్వేల్ మున్సిపాలిటీలో ముంపు గ్రామాలను విలీనం చేస్తే భౌగోళికంగా గజ్వేల్‌ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పెరుగుతుంది. ఇప్పటి వరకు గజ్వేల్‌ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని 20వార్డుల్లో 32 వేల మంది ఓటర్లు ఉండగా ముంపు గ్రామాల విలీనం జరిగితే మరో 12 వరకు కొత్త వార్డులు పెరుగుతాయి. మున్సిపాలిటీలో 55 వేల జనాభా ఉండగా ముంపు గ్రామాల్లో 15 వేలకు పైగా జనాభా ఉంది. ముంపు గ్రామాలను విలీయం చేయడం జరిగితే గజ్వేల్ మున్సిపాలిటీ జనాభా 70వేలు దాటుతుంది. ముంపు గ్రామాల్లోని ప్రజలు ఎక్కువ శాతం గ్రామ పంచాయతీలుగానే కొనసాగించాలని కోరుతుండగా మరికొంత మంది మున్సిపాలిటీలో కలుపాలని కోరుతున్నట్లు తెలుస్తుంది. ఏదీ ఏమైనా గజ్వేల్ మున్సిపాలిటీలో ముంపు గ్రామాలను ప్రభుత్వం విలీనం చేస్తుందా లేక గ్రామ పంచాయతీలుగానే కొనసాగిస్తుందా అనేది ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంది.

విలీనంపై ఎలాంటి సమాచారం లేదు

ఆర్‌అండ్‌ఆర్ కాలనీలోని గ్రామాలను గజ్వేల్ మున్సిపాలిటీ లో విలీనం చేయడంపై ఇప్పటివరకు ఎలాంటి సమాచారం లేదు. ఉన్నతాధికారుల నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు.

– నర్సయ్య, మున్సిపల్ కమిషనర్, గజ్వేల్, సిద్దిపేట జిల్లా

సైబర్ నేరాలపై అవగాహన

గజ్వేల్, సెప్టెంబర్ 29: మండల పరిధిలోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో సైబర్ నేరాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, సామాజిక రుగ్మతులపై ఆదివారం సీఐ సైదా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి

గజ్వేల్, సెప్టెంబర్ 29: పట్టభద్రులు ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ తెలిపారు. గజ్వేల్‌లో ఆదివారం నిర్వహించిన ఓటరు నమోదు అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వచ్చే మార్చిలో జరిగే శాసనమండలి పట్టభద్రుల ఎన్నికల్లో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో మల్లికార్జున్, సాదక్‌పాషా, వెంకట్‌రాంరెడ్డి,స్వామి, అమరేందర్, బీర ప్పులు పాల్గొన్నారు.

గోదావరి జలాల తరలింపు నిలిపివేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ తదితరులు

చేర్యాల, సెప్టెంబర్ 29 : తపాస్‌పల్లి రిజర్వాయర్ ద్వారా చేర్యాల ప్రాంతంలోని చెరువులను నింపిన తర్వాతే ఇతర ప్రాంతాలకు నీటిని పంపింగ్ చేయాలని బీఆర్ఎస్ మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణిశ్రీధర్‌రెడ్డి, టౌన్, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వర్‌రావు, అనంతుల మల్లేశం అన్నారు. పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోవారు మాట్లాడుతూ.. ఈ జలాలను ఆలేరు నియోజకవర్గానికి నీటిని తీసుకెళ్లే కార్యక్రమం ప్రారంభమైందని వెంటనే కాంగ్రెస్ నాయకులు దానిని నిలిపివేయాలన్నారు. ఈ ప్రాంత ప్రజల ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ మరో ఉద్యమం ప్రారంభిస్తుందన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ యువజన విభాగం ఇన్‌చార్జి శివ గారి అంజయ్య, పట్టణ కార్యదర్శి బూరగోని తిరుపతిగౌడ్, నాయకులు బీరెడ్డి ఇన్నారెడ్డి, కందుకూరి సిద్దిలింగం, ఎర్రోల్ల రామచంద్రం, బుడిగే శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

చెరువులు, కుంటలు నింపాలి

మద్దూరు(ధూళిమిట్ట), సెప్టెంబర్ 29: జనగామ నియోజకవర్గంలోని అన్ని రిజర్వాయర్లు చెరువు, కుంటలను గోదావరి జలాలతో నింపి రైతాంగాన్ని ఆదుకోవాలని బీఆర్ఎస్ మద్దూరు, ధూళిమిట్ట మండలాల అధ్యక్షులు మేక సంతోశ్‌కుమార్, మంద యాదగిరి అన్నారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ తపాస్‌పల్లి రిజర్వాయర్ నుంచి ఆలేరు నియోజకవర్గానికి గోదావరి జలాలు తీసుకెళ్లేందుకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేస్తున్న ప్రయత్నాలు మానుకోవాలన్నారు. సమావేశంలో మాజీ వైస్‌ఎంపీపీ మలిపెద్ది సుమలతామల్లేశం, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షురాలు చొప్పరి వరలక్ష్మీసాగర్, మాజీ సర్పంచ్‌లు దుబ్బుడు దీపికావేణు గోపాల్‌రెడ్డి, బర్ల రాజమల్లయ్య, బీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు కర్ర అరుణ, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు, పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.

ఫోన్లు ఎత్తరు.. సమస్య పరిష్కరించరు

- నెల గడిచినా విద్యుత్ అధికారుల స్పందన కరువు
- రైతులను ఇబ్బందులు పెడుతున్నా పట్టించుకోని అధికారులు
- పై అధికారులకు ఫిర్యాదు చేసినా అదే తీరు

భారీ వర్షాలకు నీటిలో పడి పోయిన ట్రాన్స్‌ఫార్మర్, రైతులే జేసీబీ సహాయంతో బయటకు తీసిన ట్రాన్స్‌ఫార్మర్

నంగునూరు, సెప్టెంబర్ 29: మండల పరిధిలోని ఖానాపూర్‌లో నలుగురు రైతులు కలిసి 2015లో 25కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పక్కనే ఉన్న కెనాల్‌లోకి భారీ వరద రావడంతో ట్రాన్స్‌ఫార్మర్ కొట్టుకుపోయింది. రైతులు విద్యుత్ అధికారులను పలుమార్లు సంప్రదించగా.. తమకు సంబంధం లేదని ఇరిగేషన్ అధికారులను అడగాలని బదులిచ్చినట్లు రైతులు తెలిపారు. ఇరిగేషన్ వారిని అడిగితే తమకు సంబంధం లేదని.. విద్యుత్ అధికారులదే ఆ బాధ్యత అని వారు సమాధానం చెప్పడంతో ఎవరికీ చెప్పాలో అర్థం కాలేదు. జేసీబీ సహాయంతో రైతులే స్వయంగా ఆ ట్రాన్స్‌ఫార్మర్‌ను తీసి పక్కకు పెట్టారు. మళ్లీ విద్యుత్ అధికారులను సంప్రదించగా వారం త ర్వాత ఆ ట్రాన్స్‌ఫార్మర్‌ను తీసుకెళ్లారు. నెల రోజులు గడిచినా ఇంకా ట్రాన్స్‌ఫార్మర్ ను మరమ్మతు చేయలేదు. ఎన్నిసార్లు అడిగినా విద్యుత్ అధికారుల నుంచి సరైన స్పందన లేకపోవడంతో పాటు దానికయ్యే ఖర్చులు రైతులే భరించుకోవాలని అధికారులు సమాధానం చెబుతున్నారు. చేసేదేం లేక పంటను కాపాడుకునేందుకు రైతులు కెనాల్‌లోని నీటితో పాటు పక్క రైతుల సహాయంతో పొలాలను పారిచ్చుకుంటున్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో లూజ్ వైర్ల సమస్య ఉందని.. అధికారుల దృష్టికి రైతులు తీసుకొచ్చినా అధికారులు పట్టించుకోవడం లేదని, కొందరు లైన్‌మెన్‌లు రైతుల వద్ద, ఇంటి కొత్త కనెక్షన్లకు డీడీలు కడతామని డబ్బులు తీసుకొని నెలలు గడిచినా డీడీలు కట్టకపోగా.. తిరిగి డబ్బులు కూడా రైతులకు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని కొంతమంది రైతులు వాపోతున్నారు. కొంత మంది లైన్‌మైన్‌లు వారు చేయాల్సిన పనిని కింది స్థాయి ఆపరేటర్లతో పనులు చేయించుకుంటూ ఇష్టారీత్యా డబ్బులు వసూలు చేస్తున్నారు. ఈ విషయమై పై అధికారులకు ఫిర్యాదు చేసినా వారు స్పందించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని మండలానికి చెందిన రైతులు డిమాండ్ చేస్తున్నారు.

పేదలను పట్టించుకోని రేవంత్ సర్కార్

బీఆర్ఎస్ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, సెప్టెంబర్ 29: హైడ్రా పేరుతో రేవంత్‌రెడ్డి సర్కార్ పేదలను నిద్రలేని రాత్రులు గడిపేలా చేస్తున్నదని గజ్వేల్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ.. హైడ్రా పేరుతో నేల మట్టం చేస్తున్న ఇండ్లలో నిరుపేదలు ఈ ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కమీషన్లు, సెటిల్‌మెంట్లు చేసి డబ్బులు దండుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ హైడ్రా పని అన్నారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా హైడ్రా పేరుతో పేదల ఇండ్లను నేలమట్టం చేయడం బాధాకరమన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతి శాఖలో అవినీతి కూరుకపోయిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవెర్చడంలో ప్రభుత్వం ఆసక్తిని చూపించి పేదలకు న్యాయం చేయాలని ఆయన పేర్కొన్నారు.

ఫిర్యాదు వచ్చిన 4 గంటల్లోనే నిందితుడి అరెస్టు

సమావేశంలో మాట్లాడుతున్న పోలీస్ కమిషనర్ అనురాధ

సిద్దిపేట కలెక్టరేట్, సెప్టెంబర్ 29: ఫిర్యాదు వచ్చిన నాలుగు గంటల్లోనే నిందితుడిని అరెస్టు చేశామని పోలీస్ కమిషనర్ అనురాధ తెలిపారు. ఆదివారం కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కొమురవెల్లి మండల పరిధిలోని గురువన్నపేట గ్రామంలో శనివారం బాలికపై అదే గ్రామానికి చెందిన వ్యక్తి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనకు సంబంధించి బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకొని జ్యూడీషియల్ రిమాండ్‌కు పంపామని తెలిపారు. లైంగిక దాడికి గురైన బాలికను వైద్య పరీక్షల కోసం సిద్దిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్స చేయించామన్నారు. బాధితురాలితో పాటు ఆమె తల్లిదండ్రుల స్టేట్‌మెంట్ రికార్డు చేశామని తెలిపారు. గోప్యంగా ఉంచాల్సిన ఈ విషయాన్ని సోషల్ మీడియాలో పోస్టు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేశామన్నారు. నిందితుడి ఇంటిపై దాడి చేసి వస్తువులను ధ్వంసం చేసి శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన తొమ్మిది మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

ఎన్‌సీసీతో క్యాడెట్లకు ప్రయోజనం

మాట్లాడుతున్న సంగారెడ్డి కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ రమేశ్

గజ్వేల్, సెప్టెంబర్ 29: ఎన్‌సీసీ శిక్షణతో క్యాడెట్లు క్రమశిక్షణను ఎంతగానో అలవర్చుకుంటారని దీని ద్వారా ఎంతగానో ప్రయోజనం చేకూరుతుందని సంగారెడ్డి కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ రమేశ్ సరియల్ అన్నారు. ఆదివారం గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో 33జిల్లాల సీఏటీసీ–వీ క్యాపును ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి పీఎంఎస్ రావు, సుబేదార్ మేజర్ రామ్ హరి తదితరులు పాల్గొన్నారు.

నేడు హ్యాండ్‌బాల్ పోటీలు

హుస్నాబాద్, సెప్టెంబర్ 29: మెదక్ ఉమ్మడి జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ పోటీలు హుస్నాబాద్‌లో సోమవారం నిర్వహించనున్నట్లు ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లా స్థాయి అండర్–17 బాలబాలికల విభాగంలో హ్యాండ్‌బాల్ పోటీలు జరుగుతాయని తెలిపారు. ఇందులో ఎంపికైన క్రీడాకారులు అక్టోబర్ 3నుంచి 5 వరకు నారాయణపేట జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని మినీ స్టేడియంలో జరగబోయే ఈ పోటీల ప్రారంభోత్సవానికి రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరవుతారని తెలిపారు. మూడు జిల్లాలోని హ్యాండ్ బాల్‌క్రీడాకారులు ఉదయం 9.30గంటల వరకు హుస్నాబాద్ మినీ స్టేడియం ప్రాంగణానికి చేరుకోవాలని, అర్హత సర్టిఫికెట్లను వెంట తీసుకు రావాలని కోరారు.

బైక్‌ను ఢీకొన్న కారు.. ఒకరికి తీవ్ర గాయాలు

బెజ్జంకి, సెప్టెంబర్ 29: మండలంలోని బెజ్జంకి క్రాసింగ్ వద్ద ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనడంతో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. ఎస్సై కృష్ణారెడ్డి తెలిపిన వివరాలు.. గుండారం గ్రామానికి చెందిన కొంపెల్లి నర్సయ్య (55) ద్విచక్రవాహనంపై వెళ్తూ రోడ్డు దాటుతున్నారు. ఈ క్రమంలో అదే సమయంలో హైదరాబాద్ నుంచి కరీంనగర్ వెళ్తున్న కారు బైక్‌ను బలంగా ఢీకొట్టడంతో నర్సయ్య తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు, పోలీసులు, అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో వెంటనే నర్సయ్యను పైలెట్ పర్శయ్య, ఈఎంటీ రాజేంద్రప్రసాద్ కరీంనగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఫిర్యాదు రాగానే కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేస్తామని ఎస్సై తెలిపారు.

కుల వివక్ష, అంటరానితనాన్ని నిర్మూలించాలి

కవి కృష్ణను సన్మానిస్తున్న అప్పల ప్రసాద్, ఆకుల నరేశ్‌బాబు

గజ్వేల్, సెప్టెంబర్ 29: నేటి సమాజంలో కుల వివక్ష, అంటరానితనాన్ని పూర్తిగా నిర్మూలించాలని అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సామాజిక సమరత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ అన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో సమరసత సాహితీ పక్షోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కవులు సిద్ధయ్య, భాస్కరచారి, కిషన్, తుమ్మ కృష్ణను సన్మానించారు. అనంతరం ఆయన ఆయన మాట్లాడుతూ.. మెదక్ జిల్లా గౌతోజిగూడలో జరిగిన సంఘటన దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో ఆకుల నరేశ్‌బాబు, అరణ్య, సాయినాథ్‌రెడ్డి, ఎగొండ, సత్యనారాయణ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ముక్కెర సంపత్‌కు అంబేద్కర్ సేవారత్న అవార్డు



సంపత్‌కు అవార్డు అందజేసి సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే మోహన్

హుస్నాబాద్‌టౌన్, సెప్టెంబర్ 29: జన జాగృతి కళాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ముక్కెర సంపత్ అంబేద్కర్ సేవారత్న అవార్డును అందుకున్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన ఒక పత్రిక అవార్డు కార్యక్రమంలో సంపత్‌కు ఈ అవార్డును మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో కళాసమితి సభ్యులు పాల్గొన్నారు.

పీటీఆర్‌టీయూ జిల్లా నూతన కమిటీ ఎన్నిక



నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 29: పీటీఆర్‌టీయూ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. సిద్దిపేట పట్టణంలోని కొండ మల్లయ్య గార్డెన్‌లో ఆదివారం పీఆర్‌టీయూ సిద్దిపేట జిల్లా సర్వ సభ్య సమావేశం జరిగింది. సమావేశంలో అధ్యక్షుడిగా మల్లుగారి ఇంద్ర సేనారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఆదరాసుపల్లి శశిధరశర్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా నియామకమైన మండల విద్యాధికారులు, నూతన కమిటీ జిల్లా సభ్యులను పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, పీఆర్‌టీయూ నాయకులు పాల్గొన్నారు.

పరిస్థితి విషమించి వ్యక్తి మృతి

కోహెడ, సెప్టెంబర్ 29 : కోహెడ మండల పరిధిలోని శనిగరం గ్రామానికి చెందిన దొమ్మాట కనకారెడ్డి హైదరాబాద్ దవాఖానలో పరిస్థితి విషమించి ఆదివారం మృతి చెందాడు. ఎస్సై అభిలాష్ తెలిపిన వివరాలు.. కనకారెడ్డి ఇంట్లో ఎవరూ లేని సమయంలో క్రిమి సంహారక మందు తాగి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. గమనించిన ఆయన కోడలు స్వప్న చికిత్స నిమిత్తం సిద్దిపేట దవాఖానకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని దవాఖానకు తరలించగా పరిస్థితి విషమించి మృతి చెందాడు. కోడలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ఆర్థికసాయం, నిత్యావసర సరుకులు అందజేస్తున్న చెలిమి ఫౌండేషన్ సభ్యులు

గజ్వేల్, సెప్టెంబర్ 29: మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లోని మూడో వార్డుకు చెందిన గుజెట్టి సాయికి కొంత కాలంగా రెండు కిడ్నీలు ఫెయిల్యూర్ అయ్యాయి. విషయం తెలుసుకొన్న చెలిమి ఫౌండేషన్ సభ్యులు నిత్యావసర సరుకులతో పాటు రూ.11,500 నగదు అందజేశారు. ప్రజ్ఞాపూర్‌కు చెందిన లక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడో వార్డు కౌన్సిలర్ మర్కంటి కనకయ్య ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు మంగిలిపల్లి కిరణ్‌కుమార్, కోశాధికారి ఆనంద్, ప్రధాన కార్యదర్శి సంతోశ్, యాదగిరి, తులసీదాస్, శ్రీనివాస్, ఆంజనేయులు, గంగిశేట్టి నర్సింహులు, టెంటు నర్సింహులు, కనకరాజు, బాలకుమార్, రమేశ్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కోహెడ : కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

కోహెడ, సెప్టెంబర్ 29: కోహెడ మండలం బస్వాపూర్ ఉన్నత పాఠశాలలో 2005–06 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 18 ఏండ్ల తర్వాత కలిసి అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొన్నారు. నాడు పాఠ్యాంశాలు బోధించిన గురువులను సన్మానించారు.

తొగుటలో..

తొగుట, సెప్టెంబర్ 29: మండల కేంద్రంలో 1992–93 బ్యాచ్‌కు చెందిన తొగుట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేశనం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొన్నారు.



తొగుట : పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కేసీఆర్ ఇచ్చిన అవకాశంతో జన్మధన్యమైంది

ఎస్సీ,ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్యను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ పర్సన్, ఫౌండేషన్ సభ్యులు

సిద్దిపేట టౌన్, సెప్టెంబర్ 29: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా అవకాశం కల్పించడంతో తన జన్మ ధన్యమైందని బక్కి వెంకటయ్య అన్నారు. ఎస్టీ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ మంత్రి హరీశ్‌రావు సహకారంతో తనకు గొప్ప అవకాశం వచ్చిందన్నారు. నేటికి దళితులపై జరుగుతున్న అవమానాలు చూస్తుంటే గుండె బరువు వెక్కుతుందన్నారు. ఎక్కడైనా దళితులకు అన్యాయం జరిగితే తనకు వాట్సాప్ మెసేజ్ చేస్తే అక్